పత్రికా ప్రకటన

**విజయవాడ నగర పోలీసు కమీషనర్ వారి కార్యాలయము** తేదీ : 10.04.2021

## పోరంకి పంచాయతీ , మురళీ రిసార్ట్స్ నందు ఏ .పి . వాలంటీర్స్ సేవా మిత్ర అవార్డుల ప్రధానోత్సవం సందర్భముగా ట్రాఫిక్ మళ్లింపు మరియు పార్కింగ్ ఏర్పాట్లు

ది: 12.04.2021 న ఉదయం సుమారు 10.00 నుండి 12.00 గంటల వరకూ పోరంకి పంచాయతీ , మురళీ రిసార్ట్స్ నందు ఏ .పి . వాలంటీర్స్ సేవా మిత్ర అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమానికి గౌరవనీయులు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై. యస్. జగన్మోహన రెడ్డి గారు హాజరవుతారు. ఈ సంధర్భంగా బందరు రోడ్డు మీదుగా ప్రయాణించే పలు వాహన దారుల రాకపోకలకు అసౌకర్యము కలుగకుండా ఉండేందుకు ఈ క్రింద సూచించిన ట్రాఫిక్ మళ్లింపులు మరియు మురళీ రిసార్ట్స్ వద్ద పార్కింగ్ ఏర్పాట్లు చేయడం జరిగింది

**భారీ వాహనములు మరియు లారీల మళ్లింపులు** :

అన్ని భారీ వాహనములు మరియు లారీలను ది. 12.04.2021 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఈ క్రింది సూచించిన విధంగా మళ్ళించడం జరుగుతుంది.

1 మచిలీపట్నం నుండి మరియు గుడివాడ వైపు నుండి విజయవాడ వచ్చు ఆర్టిసి బస్సులు మరియు ఇతర వాహనములు కంకిపాడు నుండి పునాదిపాడు , ఉప్పులూరు , కేసరపల్లి జాతీయరహదారి మీదుగా విజయవాడ వెళ్లవలయును . అధే విధముగా విజయవాడ నుండి గుడివాడ మరియు మచిలీపట్నం వెళ్ళు ఆర్టిసి బస్సులు మరియు ఇతర వాహనములు బెంజి సర్కిలు నుండి రామవరప్పాడు రింగ్ , ఎనికేపాడు , కేసరపల్లి , ఉప్పులూరు మీదుగా కంకిపాడు మీదుగా మచిలీపట్నం మరియు గుడివాడ వెళ్లవలయును

2. నిడమానూరు వైపు నుండి మరియు ఎనికేపాడు నుండి పోరంకి వైపుకు మరియు మురళీ రెసార్ట్స్ వైపుకు ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకూ ఏ విధమైన వాహనములు అనుమతించబడవు. వారు ఎనికేపాడు 100 అడుగుల రోడ్డు నుండి బండరు రోడ్డుకు వెళ్లవలయును. కేవలం కార్యక్రమమునకు వచ్చు వాహనములను మాత్రమే అనుమతించబడును.

**<u>పోరంకి పంచాయతీ , మురళీ రిసార్ట్స్ వద్ద ఏర్పాటు చేయబడిన పార్కింగ్ ప్రదేశములు :</u>**

1. యం.పి/యం.యల్.ఏ/మంత్రివర్యుల వాహనముల పార్కింగ్_మురళీ రిసార్ట్స్ లో పడమర వైపు పార్కింగ్ ప్రదేశము.
2. అధికారుల వాహనముల పార్కింగ్  మురళీ రిసార్ట్స్ వద్ద తూర్పు వైపు పార్కింగ్ ప్రదేశము.
3. శ్రీ చైతన్య మరియు నారాయణ కాలేజీ మైదానము తూర్పు వైపు (వాలంటీర్స్ వాహనములు మరియు బస్సుల  పార్కింగ్ )

**పోలీస్  కమిషనర్,**

**విజయవాడ సిటీ.**